ISKCON

# Bhakti Vriksha




## APPLY BHAGAVAD GITA INTO YOUR LIFE

## WEEK 1:

## The Real Aim of Life

## శ్రీ గురు ప్రణామ




ఓం అజ్ఞానతిమిరాంధస్య జ్ఞానాంజనశలాకయా
చక్షుర్ ఉన్మీలితం యేన తస్మై శ్రీ గురవే నమః

***I was born in the darkest ignorance, and my spiritual master opened my eyes with the torch of knowledge. I offer my respectful obeisances unto him.***


# శ్రీల ప్రభుపాద ప్రణతి

నమ ఓం విష్ణు-పాదాయ కృష్ణ-ప్రేష్ఠాయ భూతలే ! శ్రీమతే భక్తివేదాంత-స్వామిన్ ఇతి నామినే !!

నమస్తే సారస్వతే దేవే గౌర-వాణీ-ప్రచారిణే ! నిర్విశేష-శూన్యవాది-పాశ్చాత్య-దేశ-తారిణే!!

***I offer my respectful obeisances unto His Divine Grace A.C. Bhaktivedanta Swami Prabhupada, who is very dear to Lord Krishna on this earth, having taken shelter at His lotus feet.***

***Our respectful obeisances are unto you, O spiritual master, servant of Sarasvati Gosvami. You are kindly preaching the message of Lord Chaitanya deva and delivering the Western countries, which are filled with impersonalism and voidism.***




## శ్రీ పంచ-తత్త్వ మహామంత్ర

(జయ) శ్రీ కృష్ణ చైతన్య
ప్రభు నిత్యానంద
శ్రీ అద్వైత గదాధర
శ్రీ వాసాది గౌర భక్తవృంద



హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
హరే రామ హరే రామ రామ రామ హరే హరే



# Ice breaker

**Welcome to our program!**

Kindly introduce yourself by your name, occupation, family members, your special interest or hobbies.

Can you please speak for a minute?



## Kirtana



(జయ) రాధా-మాధవ (జయ) కుంజవిహారీ
(జయ) గోపి-జన-వల్లభ (జయ) గిరివరధారీ
(జయ) యశోదానందన, (జయ) వ్రజజనరంజన,
(జయ) యమునా-తీర వన-చారీ

## నామామృతము

*ఈ కలియుగమునందు భగవంతుని పవిత్రనామములను జపించుటయే*

*మానవ జాతియొక్క ఏకైక ధర్మము*




అతి చిన్న విషయముపైన కలహము సంభవించు యుగమైనందున శాస్త్రములు ఈ యుగపు జనులందరి హరినామ సంకీర్తనము ద్వారా ఆత్మానుభవమును బడయు విధానమును ఉపదేశించి ఉన్నవి. కనుక జనులందరును సత్సంగములనేర్పాటు చేసి తమ తమ భాషలలో మధురమైన కీర్తనలతో శ్రీకృష్ణ భగవానుని కీర్తింపవచ్చును. అట్టి సత్సంగములను అపరాధరహితముగా కావించినచో ఎటువంటి కఠిన పద్ధతులను, విధానములను అవలంభింపకుండగనే అందు పాల్గొనెడివారు. క్రమముగా ఆధ్యాత్మిక పూర్ణత్వమును పొందుదురు.



## నామామృతము

CONTD>>

అటువంటి సంకీర్తనా సత్సంగమునందు పండిత పామర, ధనిక పేద, హిందు మహ్మదీయ, చండాల బ్రాహ్మణ, భారతీయ ఆంగ్లేయ భేదము లేకుండా సర్వులు దివ్య హరినామమును శ్రణము చేసి తమ చిత్తదర్పణమును ఆవరించియున్న భౌతికసంపర్కమను ధూళిని తొలగించుకొనగలరు. ఈ విధముగా శ్రీకృష్ణుని పవిత్రనామమే జనులందరికీ ఏకైక ధర్మమని సమస్త ప్రపంచజనులు అంగీకరింపగలరు.





## జీవితపు నిజమైన లక్ష్యము

కృష్ణ చైతన్యోద్యమం ఆధ్యాత్మిక మృత్యువు నుంచి మానవ సమాజాన్ని కాపాడడానికి ఉద్దేశించబడింది. ప్రస్తుతం జాత్యాంధులైన మన నాయకులు మానవ సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్నారు. మన ఆత్మను మనం దర్శించడం, పురుషోత్తముడైన భగవంతునితో కోల్పోయిన మన అనుబంధాన్ని తిరిగి నెలకొల్పుకోవడం మానవ జీవిత పరమార్ధమని వారెరుగరు. అక్కడే ఉంది లోపం! ముఖ్యమైన ఈ విషయాన్ని గురించి మానవ సమాజానికి తెలియజెప్పడానికి ఈ కృష్ణ చైతన్యోద్యమం ప్రయత్నిస్తూంది.

వైదిక సాంప్రదాయం ప్రకారం దేవదేవుడైన శ్రీకృష్ణునితో మనకుగల సనాతనమైన అనుబంధాన్ని గుర్తించడమే మానవ జీవితానికి చరితార్ధము సమకూరుస్తుంది.

## జీవితపు నిజమైన లక్ష్యము CONTD>>





వైదిక విజ్ఞానానికి ప్రాతిపదిక అని విద్వాంసులందరూ అంగీకరిస్తున్న భగవద్గీత వలన మానవులే కాక సమస్త జీవరాసులు భగవంతుడిలో అంశలే అని మనకు తెలుస్తూంది. మన కాళ్ళూ, చేతులూ, వేళ్ళూ, చెవులు అన్నీ, మన మొత్తం శరీరానికి సేవ చేసేందుకు ఉద్దేశింపబడి ఉన్నట్లే జీవులమైన మనం భగవంతునిలోని అంశలం కాబట్టి ఆయనను సేవించడం మన కర్తవ్యం

వాస్తవమైన మన పరిస్థితి - ఎప్పుడూ ఎవరికో ఒకరికి మనం సేవచేస్తూ వుండడమే! మన కుటుంబానికో, దేశానికో, సమాజానికో, ఎవరికో ఒకరికి! మనం సేవలు చేయడానికి ఎవరూ దొరక్కపోతే ఒక్కొక్కప్పుడు ఏ పెంపుడు పిల్లినో, కుక్కనో పెట్టుకొని దానికి మనం సేవలు చేస్తూ వుంటాం. వీటివల్ల రుజువయ్యేది ఏమిటంటే - మన అసలు స్వభావం సేవ చేయడమే అని! అయినా శక్తి వంచన లేకుండా ఎవరికో ఒకరికి ఇలా మనం సేవలు చేస్తున్నప్పటికీ మనకు తృప్తి కలగడం లేదు. భౌతిక రంగంలో ప్రతీ ఒక్కడూ ఆశాభంగం చెందుతున్నవాడే! దానికి కారణం మన సేవలకు సరి అయిన లక్ష్యాన్ని మనం ఎంచుకోకపోవడమే. ఉదాహరణకు ఒక చెట్టుకి మనం సేవ చేయాలనుకుంటే దాని ఏరుకి మనం నీరు పెట్టాలి. ఆకుల మీదా, కొమ్మల మీదా, రెమ్మల మీదా నీరు పోస్తే లాభం లేదు. దీని అర్థం ఏమిటంటే, అన్ని సంక్షేమ కార్యక్రమాలూ - సమాజానికి, కుటుంబానికి, దేశానికి చేసే అన్ని సేవలు దేవదేవుడైన పురుషోత్తముణ్ణి సేవించడం వల్లనే నిజంగా ఫలిస్తాయి అని.






## జీవితపు నిజమైన లక్ష్యము CONTD>>




భగవంతునితో మనకు గల 'అంశాంశి' సంబంధాన్ని గుర్తుంచడమూ, దానికి అనుగుణంగా నడుచుకోవడమూ ప్రతి మానవునికి కర్తవ్యం. ఇది జరిగితే మన జీవితాలు చరితార్థం అవుతాయి. ఒక్కొక్కప్పుడు మనం దీనికి ఎదురు తిరిగి "దేవుడు లేదు" అనో, "నేనే దేవుడ్ని" అనో, "దేవుడు ఉంటే మాత్రం నాకేం లెక్క" అనో కూడా అంటూ ఉంటాం. కాని నిజానికి ఇలా ప్రశ్నించే తత్త్వం మనకు సహాయపడదు. నిజంగా దేవుడున్నాడు. ప్రతి క్షణం ఆయనను చూడగలం. మన జీవితములో దేవుడ్ని చూడడానికి నిరాకరిస్తే క్రూరమైన మృత్యువు రూపంలో ఆయన మన ముందు నిలుస్తాడు. ఒక రూపములో ఆయనను మనం చూడ నిరాకరిస్తే మరొక రూపంలో ఆయన కనిపిస్తాడు. భగవంతుడైన పురుషోత్తమునికి వేరు వేరు రూపాలున్నాయి. ఎందుకంటే మొత్తం జగత్తు అభివృద్ధికి ఆయనే మూలకారణం కదా! ఒక విధంగా చెప్పాలంటే ఆయనను తప్పించుకోవడం మన తరం కాదు. కృష్ణచైతన్య ఉద్యమం గ్రుడ్డి మతోన్మాదము కాదు. హఠాత్తుగా ఇటీవల తలెత్తిన ఒక తిరుగుబాటు ఉద్యమము కాదు. దేవదేవుడైన భగవంతునితో మనకు గల సంబంధము దృష్ట్యా మన నిత్య అవసరాలను తీర్చే ఒక ప్రామాణికమైన శాస్త్రీయమైన మార్గం. కృష్ణచైతన్యం భగవంతునితో మనకుగల శాశ్వత సంబంధాన్ని ఆయన పట్ల మనం నెరవేర్చవలసి ఉన్న విధులను మనకు గుర్తు చేస్తుంది.

## జీవితపు నిజమైన లక్ష్యము CONTD>>

ఈ విధంగా కృష్ణ చైతన్యం మన ప్రస్తుత మానవ జన్మలో మనం పరిపూర్ణతను సాధించేందుకు తోడ్పడుతుంది.





# DISCOVERY



**కనుగొనండి :**

1. జీవితం యొక్క లక్ష్యం ఏమిటి ?
2. కృష్ణ చైతన్యోద్యమం ఏమి చేయుటకు ప్రయత్నిస్తుందో వివరించండి ?

# UNDERSTANDING



**అవగాహన :**

1. భౌతిక ప్రవృత్తితో కూడుకున్న సంఘము యొక్క లోపం ఏమిటి ?
2. జీవితం యొక్క పరిపూర్ణత గురించి వైదిక నాగరికత ఏమి చెప్తుంది ?
3. భగవంతునికి సేవ చేయడం ఎందుకు అవసరం? ఏ ఉదాహరణ దానిని సమర్థిస్తుంది?
4. ఈ ప్రపంచంలో ప్రతీ ఒక్కరినీ ఏ విధంగా సమగ్రంగా తృప్తి పరుస్తూ సేవ చేయగలం ? మరి ఏ విధమైన పద్ధతి ద్వారా సాధ్యం కాదు? ఉదాహరణలతో వివరించండి?


# APPLICATION

<u>అనువర్తనము :</u>

**Share about what you are looking for in life.**



1. మీరు ఎప్పుడైనా, మరే విధమైన ఆత్మసాక్షాత్కారం సభకు హాజరయ్యారా? అయితే మీ అనుభవాన్ని తెలుపండి ?
2. ఈ కార్యక్రమంలో మీరు ఏ విభాగమును ఎక్కువగా ఇష్టపడుతున్నారు? ఎందుకు?




## ప్రచారమే సర్వసారము

**మానవ సమాజమునకు కృష్ణచైతన్యము ఒక గొప్ప బహుమతి**

'శుభము' నకు శ్రీల రూపగోస్వామి ఒక నిర్వచనము చెప్పేవారు. వాస్తవమునకు శుభమనగా ప్రపంచములోని జనులందరికిని సంక్షేమము సాధించు కార్యములను ఆచరించుట. ప్రస్తుత కాలములో ఒకానొక సంఘమునకో, సమాజమునకో, జాతికో సంక్షేమమును సాధించుటకు ప్రత్యేకముగా వివిధ వర్గములు కృషి చేయుచున్నవి. ఐక్యరాజ్య సమితి ద్వారా ప్రపంచమంతటికిని క్షేమమును సాధించుటకు కూడా ప్రయత్నము జరుగుచున్నది.




## ప్రచారమే సర్వసారము

**మానవ సమాజమునకు కృష్ణచైతన్యము ఒక గొప్ప బహుమతి**

కాని సంకుచిత జాతీయ కార్యక్రమములలోని లోపముల వలన అట్టి సర్వ జగత్ సంక్షేమ కార్యక్రమము ఆచరణ సాధ్యమగుట లేదు.

కృష్ణచైతన్యోద్యమము సర్వ మానవ జాతికిని, అత్యున్నత ప్రయోజనమును సాధింపజాలునట్టిది. ప్రతి వ్యక్తియు ఈ ఉద్యమము వైపునకు ఆకర్షింపబడవచ్చును. ప్రతి వ్యక్తియు దీని వలన లాభమును పొందవచ్చును. అందుకే రూప గోస్వామి మహా విద్వాంసులు ప్రపంచవ్యాప్తముగా భగవత్ కైంకర్యరూపమగు కృష్ణ చైతన్యోద్యమమును ప్రచారము చేయుటయే అత్యుత్తమమగు మానవ సంక్షేమ కార్యక్రమమని భావించిరి.

**భక్తి రసామృతము**